


# లేకుండ

మూల వాక్యము:- యోహా 1:3 కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు.

భక్తుడు పాట వ్రాసినాడు ఎవ్వరు వున్నా లేకున్నా, ఏమి నాకు లేకున్నా యేసు ఉంటే చాలు ప్రభు యేసు ఉంటే చాలు అని ఈ లోకంలో మనతో ఎన్నో ఉండాలనుకొంటాం. కొన్ని లేకుండా ఉంటే బాగుండు అనుకుంటాం. దేవుడు సర్వసృష్టిని చేసి సంతోషించినాడు. మానవుని చేసినందుకు ఒకానొక దశలో చాలా సంతోషపడినాడు.

లేనివాటిని ఉన్నట్టుగా పిలిచే దేవుడు కొన్నిటిని లేకుండా చేశాడు. దేవుడు ఎవరికి ఏమి లేకుండా చేసినాడో లేఖనాల్లో చూద్దాం.

## ❖ దేవుడిని విసర్జించిన వారికి ఏమి లేకుండును:-

**1. యాజకులు ధర్మశాస్త్రము చాలా దినములు లేకుండా పోవును:- 2దిన 15:3**

నిజమైన దేవుడైనను ఉపదేశము చేయు యాజకులైనను, ధర్మశాస్త్రమైనను చాలా దినములు ఇశ్రాయేలీయులకు లేకుండ పోవును.

**2. సమాధానము లేకుండును:- 2దిన 15:5**

ఆ కాలములలో దేశముల కాపురస్థులందరిలోను గొప్ప కల్లోలములు కలిగెను. గనుక తమ పనిపాటలను చక్క పెట్టుకొనుటకై తిరుగు వారికి సమాధానము లేకుండెను.

**3. రొట్టెయను ఆధారము లేకుండును:- యెహె 4:16**

నరపుత్రుడా, ఇదిగో యెరూషలేములో రొట్టెయను ఆధారమును నేను లేకుండ చేసినందున వారు తూనికె ప్రకారముగా బహు చింతతో రొట్టె భుజింతురు, నీళ్లు కొలచొప్పున త్రాగుచు విస్మయ మొందుదురు.

4. ఆహారము **లేకుండును: ఆమోసు 4:6 మీ పట్టణములన్నిటిలోను నేను మీకు దంతశుద్ధి కలుగజేసినను, మీరున్న స్థలములన్నిటిలోను మీకు ఆహరయు లేకుండ చేసినను మీరు నా తట్టు తిరిగిన వారు కారు. ఇదే** యెహోవా వాక్కు.

**5. ద్రాక్షరసము లేకుండా చేయును: యిర్మి : 48:33**

**ఫలభరితమైన పొలములోనుండియు మోయాబు దేశములోనుండియు ఆనందమును సంతోషమును తొలగిపోయెను ద్రాక్ష గానుగలలో ద్రాక్షా రసమును లేకుండ చేయుచున్నాను జనులు సంతోషించుచు త్రొక్కరు సంతోషము నిస్సంతోషమాయను.**

**6. ఉల్లాస, ఆనంద ధ్వని:- యిర్మీ 7:34**

ఉల్లాస ధ్వనియు ఆనంద ధ్వనియు పెండ్లి కుమారుని స్వరమును పెండ్లి కుమార్తె స్వరమును యూదాయ పట్టణములలోను యెరూషలేము వీధులలోను లేకుండ చేసెదను; ఈ దేశము తప్పక పాడైపోవును.

దేవుడు ఎందుకు ఇలా చేశాడంటే

7. కాపురస్థుడొకుడును **లేకుండును : జెఫ: 2:5 సముద్రపాతమందు నివసించు కెరేతీయులారా, మీకు శ్రమ: ఫిలిష్తీయుల దేశమైన కనాను, నిన్ను గూర్చి** యెహోవా సెలవిచ్చునదేమనగా నీయందు ఒక కాపురస్థుడైనను లేకుండ నేను లయముచేతును.

8.పిల్లలు **లేకుండును: హోషయా: 9:12**

**వారు తమ పిల్లలను పెంచినను వారికి ఎవరును లేకుండ అందమైన స్థలములో వారిని పుత్రహీనులుగా చేసెదను: నేను వారిని విడిచిపెట్టగా వారికి శ్రమ కలుగును.**

**9.వచ్చువారు, పోవువారు లేకుండును: యెహే 35:7**

**వచ్చువారు, పోవువారు లేకుండ అందరిని నిర్మూలముచేసి నేను శేయీరు పర్వతమును పాడుగాను నిర్జనముగాను చేయుదును.**

**10. సహాయకులు లేకుండును: యెహే 30:8**

**ఐగుప్తుదేశములో అగ్ని రగులబెట్టి నేను** యెహోవానై యున్నానని వారు తెలిసికొందురు.

11. ఒక్క నివాసియు **లేకుండ చేయును: యిర్మి : 50:3**

**ఉత్తరదిక్కునుండి దానిమీదికి ఒక జనము వచ్చుచున్నది ఏ** నివాసియు **లేకుండ అది దాని దేశమును పాడు చేమును మనుష్యులేమి పశువులేమి అందరును పారిపోవుదురు అందరును తర్లిపోవుదురు.**

**12. ఏమియు లేకుండా చేయును:యిర్మి : 13:19**

**దక్షిణదేశ పట్టణములు మూయబడియున్నవి: వాటిని తెరువగలవాడెవడును లేడు.యూదావారందరు చెరపట్ట బడిరి: ఏమియు లేకుండ సమస్తము కొనిపోబడెను.**

**ఎందుకు లేకుండ చేయును:**

**1. వారు మితిలేకుండ తిరుగుబాటు చేసిరి: హోష 5:2**

**వారు మితిలేకుండ తిరుగుబాటు చేసిరి గనుక నేను వారినందరిని శిక్షింతును.**

**2. యెహోవాను విసర్జించిరి గనుక: 2దిన 15:2**

ఆసా, యూదావారలా బెన్యామీనీయులారా, మీరందరు నా మాట వినుడి. మీరు యెహోవా పక్షపువారైన యెడల ఆయన మీ పక్షమున నుండును: మీరు ఆయన యొద్ద విచారణ చేసినయెడల ఆయన మీకు ప్రత్యక్షమగును: మీరు ఆయనను విసర్జించిన యెడల ఆయన మిమ్మును విసర్జించును.

అయితే మనము పశ్చాత్తాపపడి మన పాపములు ఒప్పుకొని ఆయన వైపు తిరిగిన యెడల విగ్రహములను మన జీవితములలో నుండి తొలగించుకొనిన యెడల ఆయన మన కొరకు అనేకమైన కార్యములు**లేకుండా చేయును**

### ❖ మనము ఏమి లేకుండా చేయాలి:-

**1. అన్యదేవతల బలిపీఠాలు, వాటి పేర్లు లేకుండా చేయాలి:- ద్వితి 12:3**

వారి బలిపీఠములను పడద్రోసి వారి విగ్రహములను పగులగొట్టి వారి దేవతా స్తంభములను అగ్నితో కాల్చి వారి దేవతల ప్రతిమలను కూలద్రోసి వాటి పేరులు అచ్చట లేకుండా నశింపజేయవలెను.

### ❖ దేవుడు మన కొరకు ఏమేమి లేకుండా చేసెను:-

**1. మన చుట్టు శత్రువులు లేకుండును:- ద్వితి 12:10**

మీరు యొర్దాను దాటి మీ దేవుడైన యెహోవా మీకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్న దేశమున నివాసులైన తరువాత ఆయన మీ చుట్టు నుండు శత్రువులందరు లేకుండ మీకు విశ్రాంతి కలుగజేసినందున మీరు నెమ్మది పొందునప్పుడు

2.బెదిరించు వారు **లేకుండా చేయును: యిర్మి : 30:10**

**మరియు** యెహోవా సెలవిచ్చునదేమనగా , నా సేవకుడైన యాకోబు, భయపడకుము: ఇశ్రాయేలు విస్మయమెందకుము, నేను దూరయునుండు నిన్నును, చెరలోనికి పోయిన దేశమున నుండు నీ సంతానపు వారిని రక్షించుచున్నాను: బెదిరించువాడు లేకుండ యాకోబు సంతతి తిరిగి వచ్చి నిమ్మళించి నెమ్మది పొందును.

3. **అణగద్రొక్కువారిని లేకుండా చేయును: యెష 16:4**

నేను వెలివేసినవారిని నీతో నివసింపనిమ్ము దోచుకొనువారు వారిమీదికి రాకుండునట్లు **మోయాబీయులకు ఆశ్రయముగా ఉండుము బలాత్కారులు ఓడిపోయిరి సంహరము మాని పోయెను.అణగద్రొక్కువారు దేశములో లేకుండ నశించిరి.**

**4.దుష్టమృగములు దేశములో లేకుండా:- యెహె 34:25**

మరియు అవి అరణ్యములో నిర్భయముగా నివసించునట్లును, అడవిలో నిర్భయముగా పండుకొనునట్లును నేను వారితో సమాధానార్థ నిబంధన చేయుదును, దుష్టమృగములు దేశములో లేకుండ చేయుదును. నిన్ను కట్టడం కోసం, నీ పితరుల కిచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం కోసం, ఆయన నామ ఘనత కోసం, జీవితాలు కట్టారు, అద్భుతాలు చేసారు, శత్రువులను అణగద్రొక్కాడు, సృష్టిని లోపరచాడు, సంతానాన్ని విస్తరింపచేసారు, ఏ కొదువ లేకుండ చేసారు, చివరకు పరలోక రాజ్యాన్ని స్వాస్థంగా ఇచ్చారు.

5. ఎవరి భయము లేకుండును :జెఫ 3:13

ఇశ్రాయేలీయులలో మిగిలిన వారు పాపము చేయరు, అబద్ధమాడరు, కపటములాడు నాలుక వారి నోట నుండదు.వారు ఎవరి భయము లేకుండ విశ్రాంతి గలవారై అన్నపానములు పుచ్చుకొందురు.

**6. యెరూషలేములో గుఱ్ఱములను, యుద్ధపు విల్లు లేకుండును : జెక 9.10**

**ఎఫ్రాయిములో రథములు లేకుండ నేను చేసెదను,** యెరూషలేములో గుఱ్ఱములను **లేకుండ నేను చేసెదను,** యుద్ధపు విల్లు లేకుండా పోవును, నీ రాజు సమాధానవార్త అన్యజనులకు తెలియజేయును, యూఫ్రటీసు నది మొదలుకొని భూదిగంతము వరకు అతడు ఏలును.

**7.యుద్ధము లేకుండ చేయును: 2దిన 15:15**

**ఈలాగు ప్రమాణము చేయణము చేయబడగా యూదావారందరును సంతోషించిరి: వారు పూర్ణ హృదయయుతో ప్రమాణముచేసి పూర్ణమనస్సుతో ఆయనను వెదకియుండిరి గనుక** యెహోవా వారికి ప్రత్యక్షమై చుట్టునున్న దేశస్థులతో యుద్ధములు లేకుండ వారికి నెమ్మది కలుగజేసెను.

❖ **బంధువు లేకుండ చేయని దేవుడు స్తుతినొందును గాక:- రూతు 4:14**

అప్పుడు స్త్రీలు ఈ దినమున బంధువుడు లేకుండ చేయని యెహోవా స్తుతినొందును గాక; ఆయన నామము ఇశ్రాయేలీయులలో ప్రకటింపబడును గాక.

మన కోసం మన శత్రువులను లేకుండా చేసి మన కోసం దుష్టమృగములను లేకుండ చేసిన దేవునికి స్తుతి.